


Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం 27/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# భారత్‌కు బలమైన ఎల్‌నినో హెచ్చరికలు

▶▶| 2027 వరకు

వాతావరణంపై ప్రభావం



**టి మీడియా ,సెప్టెంబర్ 26, డిల్లీ బ్యూరో :** పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు మరింత బలపడుతున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ తాజా అంచనాల ప్రకారం.. ఈ ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం దాదాపు 100 శాతం ఉంది. బలమైన ఎల్‌నినో కారణంగా భారత్‌లో ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. వ్యవసాయం, నీటి వనరులు, ఆరోగ్యంపై ప్రభావం ఉండే అవకాశం నేపథ్యంలో ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రపంచ వాతావరణ సంస్థ తాజా నివేదిక ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్‌నినో రానున్న నెలల్లో మరింత తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేందుకు దాదాపు 100 శాతం అవకాశం ఉందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్‌నినో చాలా బలమైన స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. (మిగతా 2లో)

# నకిలీ ఎరువుల గుట్టురట్టు



▶▶| వ్యవసాయ పోలీసుఅధికారులు, దాడి

**టి మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా నకిలీ ఎరువుల దందాలు సాగుతున్నాయి. తాజాగా హైదరాబాద్ శివారులోని ఓ నకిలీ డీఏపీ తయారీ కేంద్రంపై వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించారు. కుంట్లూరు పెద్దఅంబర్‌పేట్?లోని ఉషశ్రీ వెంకటేశ్వర కాలనీలో నకిలీ పొటాషియం, డీఏపీ తయారు చేస్తున్న కేంద్రంలో సుమారు 2,298 బస్తాల ముడి సరుకుతో పాటు పంపిణీకి సిద్ధంగా ఉన్న ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఓ రైతు నకిలీ యూరియా విక్రయాలపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జులై 18న పెద్దఅంబర్‌పేట్ ప్రాంతంలోని త్రిమూర్తి ఎంటర్‌ప్రైజెస్?పై దాడులు చేశారు. సుమారు 10 వేల బస్తాల నకిలీ ఎరువులను సీజ్ చేసి, ప్యాకేజింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

**మంత్రి హెచ్చరించినా అదే తీరు**

రాష్ట్రంలో నకిలీ ఎరువులని తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ అక్రమ దందాలో పాల్గొన్న ఎవరినీ వదిలిపెట్టబోమని (మిగతా 2లో)

# మత్స్యకారులకు ఉచితంగా 50 కిలోల బియ్యం

▶▶| సీఎం చంద్రబాబు ఆదేశం



**టి మీడియా ,సెప్టెంబర్ 26, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో చేపట్టిన పునరావాస చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. వేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.వరద జలాలను పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజీకి ఎగువన బ్యారేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను (మిగతా 2లో)

# కమ్యూనిటీ భవనంలో ఉంటారు



▶▶|ఫోన్ చేసి రమ్మంటారు

**టి మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ వ్యాప్తంగా సర్? నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే. అయితే నోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్?వోలు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారికి నోటీసులను అందించాలని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. అనేక ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లడం లేదు. వీరంతా దగ్గరలోని ఓ కమ్యూనిటీ భవనాల్లో కూర్చొని నోటీసులు తీసుకోవాలంటూ ఓటర్లకు పోన్లు చేస్తున్నారు. దీంతో వీలైన వాళ్లు వెళ్తున్నారు. అవగాహన లేని వారు, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఊరుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. అయితే ఇంకా దాదాపుగా 10 లక్షల మందికి అవి అందలేదు. మరో 40 లక్షల మందికి ఇచ్చిన నోటీసుల గడువు ముగియడంతో వాటిని (మిగతా 2లో)






# భారత్‌కు బలమైన ఎల్‌నినో హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)
అయితే ఎల్‌నినో తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పడం మాత్రమే భారత్‌లో ఒకే రకమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని అర్థం కాదు. ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రభావం ఉంటుందనేది సీజన్, ఇతర సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల రానున్న నెలల్లో ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులకు అవకాశం ఉందని చూడాలి.

**పెరుగుతున్న సముద్ర ఉష్ణోగ్రతలు**

ఎల్‌నినోకు ప్రధాన సంకేతమైన మధ్య, తూర్పు భూమధ్యరేఖా పసిఫిక్ ప్రాంతంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా పెరిగాయి. వివరాల ప్రకారం.. జూలైలో నినో 3.4 ప్రాంతంలో ఉష్ణోగ్రతల అసాధారణత సుమారు 2 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా, ఆ తర్వాతి వారాల్లో మరింత పెరిగింది. ఈ పరిస్థితులు ఎల్‌నినో మరింత బలపడే అవకాశాలను సూచిస్తున్నాయి. అంచనాల ప్రకారం సెప్టెంబర్--నవంబర్ 2026 మధ్య ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉంది. ఈ సమయంలో నినో 3.4 ప్రాంతంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల అసాధారణత సగటున సుమారు 3.6 డిగ్రీల సెల్సియస్‌కు చేరవచ్చని మోడళ్ల అంచనా.

**భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండొచ్చు?**

ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతం, వాతావరణ ప్రసరణపై ప్రభావం చూపే సహజ వాతావరణ వ్యవస్థ. భారత్‌లో కూడా దీని ప్రభావంతో వర్షపాతం నమూనాల్లో మార్పులు, సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులకు అవకాశం ఉంటుంది. అయితే దేశంలోని ప్రతి ప్రాంతంలో ఒకే విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. ఔమీ సెప్టెంబర్--నవంబర్ 2026 అంచనాల ప్రకారం ప్రపంచంలోని దాదాపు అన్ని భూభాగాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలకు అవకాశాలు పెరిగాయి. వర్షపాతం విషయంలో మాత్రం ప్రాంతాలవారీగా పరిస్థితులు మారవచ్చు. భారత మహాసముద్రంలో పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్పరిస్థితి కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఔమీ పేర్కొంది. ఇది ఎల్‌నినో ప్రభావాన్ని కొన్ని ప్రాంతాల్లో మరింత మార్చవచ్చు.

**వ్యవసాయం, నీటి వనరులపై ప్రభావం**

వర్షపాతం నమూనాల్లో మార్పులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయ ప్రాంతాల్లో నీటి లభ్యత, పంటల ప్రణాళిక, దిగుబడులపై అనిశ్చితి పెరగవచ్చు. నీటి వనరుల నిర్వహణ, పంటల ప్రణాళిక, ముందస్తు వాతావరణ హెచ్చరికలను ఉపయోగించుకోవడం ఈ సమయంలో కీలకంగా మారుతుంది. అయితే ఏ పంటకు ఎంత నష్టం జరుగుతుందనే విషయాన్ని ఇప్పుడే ఖచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. స్థానిక వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, నీటి లభ్యత వంటి అంశాలపై ప్రభావం ఆధారపడి ఉంటుంది.

# కమ్యూనిటీ భవనంలో ఉంటారు

(మొదటి పేజీ తరువాయి)
రద్దు చేసినట్లు సర్? గణాంకాలు చెబుతున్నాయి.

**కమ్యూనిటీ భవనానికి వచ్చి స్లిప్ తీసుకోవాలి**

ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్‌లోని శ్రీరామ కాలనీలో నివసిస్తున్న రాజు పేరు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) నోటీసుల జాబితాలో ఉంది. ఈ తరహా సమస్య వచ్చినప్పుడు బీఎల్‌వో ఆయన ఇంటికి వచ్చి ఆయనకు నోటీసును అందించాలి. కానీ గాంధీనగర్ సామాజిక భవనం వద్దకు వచ్చి నోటీసును తీసుకోవాలంటూ బీఎల్‌వో ఫోన్ చేయడంతో రాజు అక్కడకు వెళ్లి నోటీసు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన భార్య పేరు కూడా నోటీసుల జాబితాలోకి వచ్చింది. దీంతో ఆమెను ఇందిరానగర్ కమ్యూనిటీ భవనం వద్దకు వచ్చి స్లిప్ తీసుకోవాలని బీఎల్‌వో చెప్పారు. అయితే ఆ ప్రాంతం దూరం కావడంతో ఆమె వెళ్లలేదు.

**వాట్సప్‌లో పంపిస్తాం**

ఇదే తరహాలోనే మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్‌కు చెందిన సరిత పేరు నోటీసుల జాబితాలో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో కనిపిస్తోంది. బీఎల్?వోకు ఫోన్? చేస్తే స్థానిక మున్సిపల్? కార్యాలయం వద్దకు వచ్చి నోటీసులు తీసుకోవాలని చెప్పారు. తీరా అక్కడికి వెళ్తే అడగగా వారి వద్ద నోటీసు కాపీ లేదని, వాట్సప్‌లో పంపిస్తామని అధికారులు చెప్పడంతో ఆమె ఖాళీ చేతులతోనే వెనుదిరిగారు.

**హైదరాబాద్?లో మరింత ప్రభావం**

గ్రేటర్? హైదరాబాద్? పరిధిలో 10 వేల పోలింగ్? స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 38 లక్షల 94 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. అయితే 7.03 లక్షల మందికి నోటీసులు సిద్ధమయ్యాయి. అయినా వాటిని పంపిణీ చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇంకో 18 లక్షల మంది ఓటర్ల నుంచి నోటీసులకు సమాధానం లేదు. ఓటర్లకు నోటీసులు వచ్చినట్లు తెలియకపోవడం, బీఎల్‌వోలు వాటిని నేరుగా అందించకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**గుర్తింపు పత్రాలు సక్రమంగా లేకపోవడంతో**

అనేక మంది బీఎల్?వోలు ఏదో ఒక చోట కూర్చొని ఫోన్లు చేస్తున్నారు. తర్వాత నోటీసులు తీసుకొని వెళ్లాలని వారు చెప్పడంతో ఓటర్లు కూడా ఆసక్తి చూపడం లేదు. మరికొంత మంది పరిస్థితి విభిన్నంగా ఉంది. కొంతమందిలో పని పోతుందన్న భయం, మరికొంత మంది దగ్గర నిర్దేశిత గుర్తింపు పత్రాలు సక్రమంగా లేకపోవడం వంటివి కూడా ఓటర్ల అనాసక్తికి కారణాలుగా చెప్పవచ్చు.

**చిరునామాలు లభించడం లేదు**

బీఎల్‌వోలు నోటీసులను నేరుగా ఇళ్లకు వెళ్లి ఓటర్లకు అందించి అవగాహన కల్పిస్తే కొంత ఫలితం ఉంటాయని ఓటర్లు, రాజకీయపార్టీల నాయకులు అంటున్నారు. అయితే ఓటర్ల ఇంటి చిరునామాలు తమకు లభించడం లేదని, అందుకే ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తున్నామని హైదరాబాద్‌కు చెందిన ఓ బీఎల్‌వో చెబుతున్నారు. గ్రామీణ జిల్లాల్లోని పలువురు ఓటర్లు ఓటర్లు స్థానికంగా ఉండటం లేదన్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాల్లో నివసిస్తుండడమూ ఇందుకు కారణంగా చెప్పవచ్చు.

# తిరుమలలో 'స్మార్ట్' బస్టాప్‌లు

**● స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ప్రత్యక్షం!**

**టి మీడియా ,సెప్టెంబర్ 26 , తిరుమల :**

"వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన, వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి ఈ చరాచర సృష్టిలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. శ్రీవారికి సాటిరాగల దేవుడు భూత, భవిష్యత్ కాలాల్లో మరొకరు ఉండరని" ఈ శ్లోకానికి అర్థం. తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధి కెక్కింది. తిరుమల గిరిపై సాలగ్రామ శిలగా, అర్చావతార మూర్తిగా, స్వయంభువుగా శ్రీ వెంకటేశ్వరస్వామి వెలిశాడు. అందుకే ఆయణ్ని బాలాజీ, గోవిందుడు, ఏడుకొండలవాడని అని రకరకాల పేర్లతో భక్తులు పిలుస్తారు.

తిరుమల గురించి ఎన్నో ఆధ్యాత్మిక, పురాణ చరిత్రలున్నాయి. నిత్యకల్యాణం, పచ్చతోరణంగా భాసిల్లుతూ నిలయం ఎన్నో అద్భుతాలకు నిలయంగా మారింది. అందుకే ప్రతిరోజు స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలోనే వారికి సౌకర్యాల కల్పనతోపాటు మౌలిక సదుపాయాల పెంపుపై టీటీడీ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే భక్తుల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది.

ఇందులో భాగంగానే తిరుమలలో భక్తుల ప్రయాణం మరింత సౌకర్యవంతం కానుంది. ఉచిత బస్సుల కోసం బస్టాపుల్లో వేచిచూసే కష్టాలకు త్వరలో చెక్ పడనుంది. బస్సు ఎక్కడుందో తెలిసేలా సరికొత్త టెక్నాలజీ అందుబాటులోకి రాబోతోంది. తిరుమల గిరులపై నడుస్తున్న ఉచిత ఎలక్ట్రిక్ 'ధర్మ రథం' బస్టాప్‌లను స్మార్ట్‌గా తీర్చిదిద్దేందుకు టీటీడీ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏ



బస్సు ఎప్పుడు వస్తుంది? ఏ రూట్?లో వెళ్తుంది? ఎక్కడెక్కడ ఆగుతుంది? గమ్యానికి ఎంత దూరంలో ఉంది? తదితర వివరాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకునేలా 'క్యూఆర్ కోడ్' విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఈ మేరకు తిరుమలలోని 20 ప్రధాన బస్టాప్‌లను స్మార్ట్‌గా మార్చనున్నారు. ప్రతి బస్టాప్‌లో బస్సు తిరిగే రూట్?కు సంబంధించిన లొకేషన్‌ను సూచించే ప్రత్యేక క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు బస్టాప్‌నకు చేరుకోగానే తమ మొబైల్? క్యూఆర్ కోడ్‌ను స్కాన్? చేయాలి. వెంటనే బస్సు వెళ్లే రూట్‌మ్యాప్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది. ఆ రూట్‌మ్యాప్‌లో తాము దిగాల్సిన ప్రాంతం(లొకేషన్)పై క్లిక్ చేయగానే, తమ గమ్యస్థానానికి బస్సు ఎంత సమయంలో చేరుకుంటుందనే కచ్చితమైన సమయాన్ని చూపిస్తుంది.

**గమ్యస్థానాలకు చేరుకోవచ్చు**

గమ్యం చేరగానే సమాచారం వస్తుంది. ప్రస్తుతం బస్సుల్లోని సహాయ సిబ్బంది స్టాప్‌ల పేర్లు చెబుతున్నారు. అయినా కొత్తగా వచ్చే భక్తులు తాము దిగాల్సిన ప్రాంతాలను సరిగ్గా గుర్తించలేక అయోమయానికి లోనవుతున్నారు. ఈ కొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తే భక్తులు ఇబ్బంది లేకుండా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులను టీటీడీ ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం 18 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఇటీవల రిలయన్స్ సంస్థ అందించిన 25 బస్సులు, భారత్ బయోటెక్ ఫౌండేషన్ అందించిన ఏడు బస్సులతో కలిపి మొత్తం 50 ఎలక్ట్రిక్ ధర్మ రథాలు అందుబాటులో ఉన్నాయి. ఆర్టీఏ రిజిస్ట్రేషన్ తదితర లాంఛనాల అనంతరం కొత్తగా వచ్చిన బస్సులన్నీ పూర్తిస్థాయిలో రోడ్డెక్కితేప్రతి మూడు నిమిషాలకు ఒక ఉచిత బస్సు భక్తులకు బస్టాప్‌లో అందుబాటులో ఉంటుందని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పేర్కొన్నారు.

# బస్టాండును పునః ప్రారంబించిన ఎం ఎల్ ఏ

**టీ మీడియా,సెప్టెంబర్ 26 ,పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని బస్టాండులో 39 లక్షలతో సీ సి బెడ్ పనులు నిర్మాణశీ పూర్తి చేసి బస్టాండును ఆకర్షణీయమైన పెయింటింగ్స్ తో అందంగా ముస్తాబు చేసిన బస్టాండును పునః ప్రారంబించిన వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు పట్టణ మండల ప్రజల కలను నిజం చేశారని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ లు తాజా మాజీ కౌన్సిలర్ లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిమానులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు



# నకిలీ ఎరువుల గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి)
వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. అయినప్పటికీ కుంట్లూరులో తాజాగా బయటపడిన నకిలీ ఎరువుల వ్యవహారం అక్రమార్కులు యథేచ్ఛగా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనడానికి నిదర్శనంగా నిలిచింది. రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా పెద్దఅంబర్‌పేట్, కుంట్లూరు, పసుమాముల తదితర శివారు ప్రాంతాల్లో నకిలీ ఉత్పత్తులు, విత్తనాల తయారీ విచ్చలవిడిగా సాగుతోంది.

**ప్రతి షెడ్ చెక్ చేస్తాం**

నిర్వాహకులు ఖాళీ స్థలాలను లీజుకు తీసుకొని పెద్ద షెడ్లను నిర్మించి, ఏదో ఎంటర్‌ప్రైజెస్ పేరిట బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలను తయారు చేసి ప్రముఖ బ్రాండెడ్? కంపెనీ పేర్లు ఉన్న బస్తాల్లో ప్యాక్ చేస్తున్నారు. వరి, పత్తి సాగు చేసే రైతుల నుంచి ఉన్న అధిక డిమాండ్‌ను ఆసరాగా చేసుకొని విక్రయిస్తున్నారు. అయితే తాజాగా కుంట్లూర్? నకిలీ ఎరువు విషయంపై అబ్దుల్లాపూర్?మెట్ మండల వ్యవసాయ అధికారి పల్లవిని సంప్రదించగా, నకిలీ ఎరువులు, విత్తనాల తయారీపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని ప్రతి షెడ్‌లోనూ తనిఖీలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## మత్స్యకారులకు ఉచితంగా 50 కిలోల బియ్యం

(మొదటి పేజీ తరువాయి)
ఆదేశించారు. గతంలో చేసిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితులపై సీఎస్ సాయిప్రసాద్ సహా ఉన్నతాధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఐదు రోజులుగా సముద్రంలో వేటకు వెళ్లలేకపోయిన మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన




**టీ మీడియా, సెప్టెంబర్ 26 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ స్కూల్ లో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి ప్రారంభించారు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో కూడిన ఫ్లెక్సీలు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థులు గృహసందర్శనలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు ప్రతి ఇంటికి ఒక మొక్కను ఉచితంగా అందించి పర్యావరణ కాలుష్యం ఏ విధంగా జరుగుతుంది కాలుష్యాన్ని ఎలా నివారించాలి కాలుష్యం వల్ల కలిగే నష్టాలు ఏమిటి అనే అంశాలను ప్రజలకు వివరించారు విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తూ ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు పర్యావరణ పరిరక్షణ పట్ల చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు విద్యార్థులు వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైన్స్ బంద్.. ఫంక్షన్ హాల్‌లో ఫుల్ ఎంజాయ్!



**● సిద్దిపేటలో 100 మంది ఉద్యోగుల మందు పార్టీ!**

**టి మీడియా ,సెప్టెంబర్ 26, సిద్దిపేట ;**

సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల విందు పార్టీ చర్చనీయాంశంగా మారింది. సుమారు 100 మంది పి ఇ టి లు ఈ విందులో పాల్గొన్నట్లు సమాచారం. పార్టీ సందర్భంగా కొందరు మద్యం సేవించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో మద్యం బంద్ ఉన్నరోజు విందు, జల్సాలు జరుపుకోవడం దుమారం రేపుతోంది.

గణేష్ నిమజ్జనం నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ జిల్లాలోని వైన్ షాపులను మూసివేసిన సమయంలోనే ఈ విందు ఏర్పాటు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నారా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సిద్దిపేటలో క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలు ముగిసిన అనంతరం పాల్గొన్న ఉద్యోగుల కోసం విందు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మద్యం సరఫరా, వినియోగానికి సంబంధించిన నిబంధనలు పాటించారా? అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, దృశ్యాలు బయటకు రావడంతో ప్రభుత్వ ఉద్యోగుల విందు పార్టీపై చర్చ జరుగుతోంది. అధికారుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆలయంలో ఇనుప పైపుల చోరీ



**⏭ పట్టుకున్న గ్రామస్తులు**

**టీ మీడియా,సెప్టెంబర్26,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ప్రసిద్ధి చెందిన కోటిలింగాల ఆలయ ప్రాంగణంలో ఇనుప పైపుల చోరీ ఘటన కలకలం రేపింది.ఆలయం అటవీ ప్రాంతంలో ఉండటం,రాత్రి వేళ అక్కడ ఎవరూ ఉండకపోవడాన్ని ఆసరాగా చేసుకొని ఆలయ ప్రాంగణంలోని వస్తువులను కొందరు దొంగిలిస్తున్నట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో వస్తువులు చోరీకి గురవుతున్న నేపథ్యంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆలయం వద్ద ఉన్న రేకుల షెడ్డుకు అమర్చిన ఇనుప పైపులను కొందరు తొలగించి ఆటోలో తరలిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు.దీంతో అప్రమత్తమైన గ్రామస్తులు ఆలయ కమిటీ చైర్మన్ ఆలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాపుకాసి ఆటోను అడ్డుకుని అనుమానితులను పట్టుకున్నారు.అనంతరం పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటనా స్థలానికి చేరుకొని అనుమానితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై ఆలయ కమిటీ చైర్మన్ ఆలెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆలయం అటవీ ప్రాంతంలో ఉండటంతో రాత్రి వేళ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆలయ ఆస్తులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం




**టీ.మీడియా,సెప్టెంబర్26,చింతూరు:**

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ .మణిమాల తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి.శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చింతూరు పరిసర ప్రాంతాలలో గొప్ప పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని దానికి ఉదాహరణగా పొల్లూరు జలపాతం, మోతుగూడెం పరిసర ప్రాంతాలు గొప్ప పర్యాటక ప్రదేశాలుగా వెలుగొందుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని నిత్యము పర్యాటకులతో సందడి చేస్తున్నాయని తెలిపారు. ఐ. క్యు. ఏ.సి.కో ఆర్డినేటర్ డాక్టర్. వై.పద్మ మాట్లాడుతూ అంతర్జాతీయ సమాజంలో పర్యాటక పాత్ర మీద అవగాహన పెంచడం, అది ప్రపంచవ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక,రాజకీయ,ఆర్థిక విలువలను ఎలా ప్రభావితం చేసిందో తెలిపారు. ఇంగ్లీష్ అధ్యాపకులు ఎం. రాకేష్ రాజ్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక సంస్థ ఈ వేడుకలను సెప్టెంబర్ 27న నిర్వహిస్తుందని తెలిపారు. జువాలజీ అధ్యాపకులు కె.సత్య గణేష్ జ్ఞాపకాల కొరకు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా సరిహద్దులు దాటి ఆయా ప్రదేశాలను చూస్తున్నారని తెలిపారు. చరిత్ర అధ్యాపకులు బి.శ్రీనివాసరావు కార్యక్రమంలో డా.జి.ఝాన్సీ, జి. సాయికుమార్ , ఎన్. ఆనంద్, కోట్ల. లక్ష్మీ ప్రసన్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**⏭ కలెక్టర్ కే. దినేష్ కుమార్ క్షేత్రస్థాయి పరిశీలన**

**టీ మీడియా,సెప్టెంబర్26,చింతూరు:**

ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల నేపథ్యంలో శబరి, గోదావరి నదుల వరద పరిస్థితిపై ప్రజలు రానున్న 24 నుంచి 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు పునరావాస కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.శనివారం చింతూరు డివిజన్ పరిధిలోని కూనవరం, వి.ఆర్.పురం ప్రాంతాల్లో కలెక్టర్ కే. దినేష్ కుమార్, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో శుభం నొక్వల్, ఓ ఎస్ డి జావలి ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి, వరద ప్రభావం, రహదారులు, రాకపోకలు, ప్రజల భద్రత, పునరావాస ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ అక్కడి వరద నీరు దిగువ ప్రాంతాలకు చేరడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ, ఐటీడీఏ, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ మైకుల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. చింతూరు డివిజన్‌లో సుమారు 135 పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, 161 గ్రామాల్లో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలిపారు.రానున్న 24 నుంచి 48 గంటలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సాయంత్రం నుంచి గోదావరి నీటిమట్టం కూడా పెరిగే అవకాశం ఉన్నందున మొదటి, రెండో ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి ప్రవాహం పెరిగినప్పుడు శబరి వరద నీరు దిగువకు వెళ్లే వేగం తగ్గి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన గ్రామాల్లోని ప్రజలకు నిత్యావసర సరుకుల కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# విద్యార్థినులతో టీచర్ కీచక చేష్టలు..

**⏭ చర్యలు లేకపోవడంపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**టి మీడియా ,సెప్టెంబర్ 26, ఖమ్మం రూరల్ :**




విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించాడు. సదరు ఉపాధ్యాయుడి కీచక చేష్టలపై ప్రధానోపాధ్యాయుడికి విద్యార్థినులు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థినుల తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల ఉన్నత పాఠశాలలో ఎండీ షఫీ కహమద్ ఫిజికల్ డైరెక్టర్‌గా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొద్దిరోజులుగా సీనియర్ విద్యార్థినులతో అతను అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీనిపై విద్యార్థినులు మూడు రోజుల క్రితం ప్రధానోపాధ్యాయుడు నందులాల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు.

అయితే విద్యార్థినులు ఫిర్యాదు చేసిన అనంతరం సదరు ఉపాధ్యాయుడు రెండు రోజులుగా సెలవులో ఉండటంతో తల్లిదండ్రులకు అనుమానం మరింత పెరిగింది. దీంతో శనివారం పలువురు తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ప్రధానోపాధ్యాయుడిని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినుల విషయంలో ఎలాంటి జోక్యాలు లేకుండా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారం బయటకు వచ్చిన తర్వాత కొందరు వ్యక్తులు ఇంటింటికీ వెళ్లి తమను ప్రశ్నిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థినులు తమతో జరిగిన విషయాలను స్వేచ్ఛగా చెప్పిన తర్వాత వారిపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని అన్నారు. విద్యార్థుల వ్యవహారంలో రాజకీయ నాయకుల జోక్యం ఎందుకని ప్రశ్నించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలు తేల్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులు ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేసిన విషయాన్ని ధ్రువీకరించిన ప్రధానోపాధ్యాయుడు నందులాల్.. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యార్థినుల ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కాళ్లు, చేతులు, తల వేరు..

**⏭ విజయవాడలో యువతి హత్య కేసు**

**టి మీడియా ,సెప్టెంబర్ 26, ఎన్టీఆర్ :**



ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో సంచలనం సృష్టించిన యువతి హత్య కేసులో పోలీసులకు కీలక ఆధారం లభించింది. సుమారు పది రోజుల క్రితం ఓ యువతిని దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీటిపిఎస్ కూలింగ్ కెనాల్‌లో పడేసిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

కూలింగ్ కెనాల్‌లో లభించిన మృతదేహ భాగాలపై పోలీసులు విచారణ చేపట్టగా.. మృతురాలు మంగళగిరికి చెందిన కళ్యాణిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె చేతిపై ఉన్న టాటూ ఆధారంగా ఓ వ్యాపారి అందించిన సమాచారంతో పోలీసులు మృతురాలి వివరాలను నిర్ధారించుకున్నట్లు వెల్లడించారు.

కళ్యాణి హత్య వెనుక వ్యక్తిగత సంబంధాలు కారణమై ఉండొచ్చనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యంగా వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగిందా అనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ముందు కళ్యాణి ఎవరితో కలిసి నివసించింది? ఆమెకు ఎవరితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి? చివరిసారిగా ఎవరితో సహజీవనం చేసింది? అనే వివరాలను సేకరిస్తున్నారు.

కళ్యాణిని నిందితులు అత్యంత క్రూరంగా హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాళ్లు, చేతులు, మొండెం, తలను వేర్వేరు భాగాలుగా చేసి కూలింగ్ వీటి పిఎస్ కూలింగ్ కెనాల్‌లో పడేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. మృతదేహాన్ని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారినప్పటికీ.. చేతిపై ఉన్న ప్రత్యేక గుర్తు కేసులో కీలక ఆధారంగా మారింది.

కళ్యాణి ఎవరితో చివరిగా మాట్లాడింది, ఆమె ఫోన్ కాల్స్, పరిచయాలు, నివాస వివరాలు వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. హత్యకు పాల్పడిన వ్యక్తులు లేదా వ్యక్తులను గుర్తించేందుకు వివిధ కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. కేసులో మరిన్ని వివరాలు పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఉప ఎన్నిక అనివార్యం!

**⏭ 'సర్' పూర్తయ్యాకే ం మోగనున్న నగారా**

**⏭ ఖైరతాబాద్‌పై 3 పార్టీల ఫోకస్**

**టి మీడియా ,సెప్టెంబర్ 26, డిల్లీ బ్యూరో :**




గురువారం సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నిక ఖరారైంది. 2023లో బీఆర్?ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎంపికైన దానం నాగేందర్‌పై కొద్ది రోజుల క్రితం అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. దానం నాగేందర్ మాజీ ఎమ్మెల్యేగా మారడంతో ఆరునెలల్లోపు ఉప ఎన్నిక నిర్వహించాల్సిన పరిస్థితులు అనివార్యమయ్యాయి.

**ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన తరువాతే**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(ఎస్?ఐఆర్) పూర్తయ్యాకే బై ఎలక్షన్ ఉంటుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. సర్ ప్రక్రియ ప్రకారం నవంబరు 9న ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. దీంతో నవంబరు మూడో వారం నుంచి వచ్చే ఏడాది మార్చి తొలివారం లోపు ఎప్పుడైనా ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఎస్?ఐఆర్ ప్రక్రియలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో 90 వేల మంది ఓటర్లకు ఎన్నికల అధికారులు వివరాల్లో తేడాలున్న కారణంగా నోటీసులు ఇచ్చారు. నోటీసులకు సరైన సమాధానాలను ఇవ్వకపోతే భారీగా ఓట్లు గల్లంతయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**విజయంపైనే మూడు పార్టీల గురి**

సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడగానే కాంగ్రెస్ పార్టీ తరఫున రాబోయే ఉప ఎన్నికల్లో పోటీచేసి ఘన విజయం సాధిస్తానని దానం నాగేందర్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా పి.విజయారెడ్డి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆమెపైనే దానం బీఆర్?ఎస్? నుంచి గెలిచారు. ప్రస్తుతం ఇద్దరు కాంగ్రెస్? పార్టీలోనే ఉన్నారు. పీసీసీ, ఏఐసీసీ ఎవరికి టికెట్? ఇస్తుందో అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 2023 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచినట్టే ఈ సారి కూడా ఖైరతాబాద్?లో బీఆర్?ఎస్? గెలవాలని ఆ? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టుదలతో ఉన్నారు. గురువారం రాత్రి అందుబాటులో ఉన్న సీనియర్? నేతలతో అంతర్గతంగా చర్చించినట్లు సమాచారం. ఇక బీజేపీ నుంచి ఆ పార్టీ సీనియర్ నేత చింతల రామచంద్రారెడ్డిని పోటీ చేయించేందుకు అగ్రనేతలు నిర్ణయించారు. రెండురోజుల క్రితమే భారతీయ జనతా పార్టీ ఖైరతాబాద్? నేతలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలి**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటీషన్‌పై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును బీఆర్?ఎస్ పార్టీ స్వాగతిస్తోందని ఆ పార్టీ విప్ కేపీ వివేకానంద అన్నారు. బైపోల్?కు వెళ్లాల్సిందేనని కోర్టు స్పష్టం చేసే అంశం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని వ్యాఖ్యానించారు. బీఆర్?ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్?లోకి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.

**ఫిరాయింపు రాజకీయాలకు చెంపపెట్టు**

దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విజయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్?ఛార్జి చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ పరిణామం ఫిరాయింపు రాజకీయాలకు చెంపపెట్టు వంటిదని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వరద ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలి



**▶▶|జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్**

**టీ మీడియా,సెప్టెంబర్26,చింతూరు:**
వరదలు, భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం చింతూరు ఐటీడీఏ సమావేశ మందిరంలో పొలాల్లో ఎక్కువ కాలం నీరు నిలిచిపోతే పంటలు దెబ్బతినే అవకాశం ఉన్నందున నీటిని బయటకు మళ్లించే ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. వరద నీటితో ముంపునకు గురైన కొన్ని నివాస ప్రాంతాల్లో కూడా నీటిని సాయంత్రంలోగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నష్టం వివరాలనుసమర్పించాలి

వరదల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టం, ఇళ్లు దెబ్బతిన్న వివరాలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు, పశువుల నష్టం, ఇతర ఆస్తుల నష్టానికి సంబంధించిన సమగ్ర వివరాలను అన్ని శాఖల అధికారులు వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు కొన్ని శాఖలు నష్టం వివరాలను సమర్పించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నష్టం అంచనా వివరాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ , చింతూరు పీవో శుభం నొక్వల్, ఓ ఎస్ డి జావళి, పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్, ఎస్ డి సి బాలకృష్ణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, డ్వామా పిడి బి. రాంప్రసాద్, పి హెచ్ ఓ నరేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఉమా,ఎ పి ఓ జనరల్ రామ తులసి, డిఇ లు సుబ్బారావు, శ్రీరామచంద్రమూర్తి, వివిధ శాఖల అధికారులు, చింతూరు డివిజన్‌కు చెందిన ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి



**టీ మీడియా ,సెప్టెంబర్ 26, కూసుమంచి:**
చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు మండల కేంద్రం కూసుమంచిలో శనివారం ఘనంగా జరిగాయి.టీ డబ్ల్యు యం ఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలోగ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం లో గుండా ఉపేందర్ రెడ్డి తో పాటు, కూసుమంచి గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు రావుల ఉమా, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, గంజి ఉదయ్ కుమార్, కొక్కిరేణి రామస్వామి, కొక్కిరేణి వీరభద్రం, తంగేళ్ల చంద్రయ్య కొక్కిరేణి వీరన్న , కొక్కిరేణి పిచ్చయ్య ,సీతయ్య, సత్యం, గొల్లపూడి శ్రీకాంత్ , కొక్కిరేణి వినోద్, కొక్కిరేణి మంగమ్మ, భద్రకాళి, ఎల్లమ్మ, కొక్కిరేణి గురవమ్మ, కొక్కిరేణి రమేష్, బద్దం వెంకటరెడ్డి,మంద చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ సిడిపిఓ పద్మ



**టీ మీడియా ,సెప్టెంబర్ 26, మెట్‌పల్లి :**
పట్టణ సెక్టార్ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా అనుకూలంగా వ్యవహరించేందుకు ఒక్కో అంగన్‌వాడీ కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున మూడు నెలలకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.63,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది.ఈ మేరకు సెప్టెంబర్ 26న ఫిర్యాదుదారుడి నుంచి ఆమె కార్యాలయ ఆవరణ వెలుపల రూ.63,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సీడీపీవో పద్మను అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# వేడుకగా ఆర్జేసి డిగ్రీకళాశాల ఫ్రెషర్స్ డే







**టి మీడియా, సెప్టెంబర్ 26,ఖమ్మం :**
స్థానిక ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రె షర్స్ డే శనివారం నగరంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో వేడుకగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరయ్యారు తొలుత ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం కష్టపడితే దేనినైనా సాధించ వచ్చున్నారు . 28 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆర్జేసి డిగ్రీ కళాశాల తన ప్రస్థానంలో అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాల కు చెందిన అనేక మంది విద్యార్థులు సైంటిస్టు, విద్యా, కళా,క్రీడా, వ్యాపార,రాజకీయ,ప్రభుత్వ ఉద్యోగ రంగాలలో స్థిర పడి ఉన్నారని తెలిపారు.దీనితో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఆర్జేసిదేనన్నారు. డిగ్రీ స్థాయి లో బహుళ జాతి కంపెనీల్లో ప్లేస్మెంటు ్లసాధించిన ఘనతకూడాతమకళాశాలకేదక్కుతుందన్నారు.ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు సాగించిన విజయ పరంపరను ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా కొనసాగించాలని సూచించారు.దీనికి విద్యార్థులు నిరంతరం కళాశాలకు హాజరవుతూ ఉపాధ్యాయులు చెప్పినదాన్ని అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం కష్టపడితే సాధించ వచ్చున్నారు.నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని,ఆదిశ లోనే ఇప్పటి వరకు తమ విద్యార్థులు నడుచుకున్నారని,ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఆవిధంగా ముందుకు సాగుతూ తల్లిదండ్రుల కలల ను నెరవేర్చాలని,తద్వారా మీకు పాఠాలు చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో,పరీక్షలలో గెలుపొందిన పలువురు విద్యార్దులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి అతిధి గా విచ్చేసిన కృష్ణను కళాశాల విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,ఇన్చార్జి లుఆంజనేయులు, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ రోడ్లు.. ప్రయాణం నరకం!

**▶▶| అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి**

**▶▶|సమస్యలను పరిశీలించిన గిరిజన సంఘం నేతలు**

**టీ మీడియా,సెప్టెంబర్26,సింగరేణి(కారేపల్లి):**
ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నాయని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు,తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ నాయక్ విమర్శించారు.శనివారం కారేపల్లి మండలంలోని చీమలపాడు, రేలకాయలపల్లి,బాజుమల్లాయిగూడెం ప్రాంతాల్లో రహదారుల పరిస్థితిని గిరిజన సంఘం నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీమలపాడు నుంచి లక్ష్మీపురం,పాత తడకలపూడి వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణం నరకాన్ని తలపిస్తోందన్నారు.రహదారి పరిస్థితి కారణంగా అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం గ్రామాలకు చేరుకోలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే మార్గం మీదుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌కు వెళ్లాల్సి ఉండటంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

తండాలో చెరువులా రోడ్డులి జైత్రం తండా గ్రామపంచాయతీ పరిధిలో రహదారి పూర్తిగా దెబ్బతిందని నాయకులు తెలిపారు.వర్షపు,మురుగు నీరు బయటకు వెళ్లే అవకాశం లేక రోడ్డుపైనే నిలిచిపోయి చెరువును తలపిస్తోందన్నారు.గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు నిలిచి దోమలు,కీటకాలు,పాములకు ఆవాసంగా మారుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూడు చిన్నా,తిప్పల కృష్ణ,మొలకం



రమేష్, ఆవుల వెంకటేష్,తిప్పల రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 26, అన్నపురెడ్డిపల్లి :**
ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్ తెలిపారు.శనివారం డీఎంహెచ్ఓ ఎర్రగుంట పరిధిలోని అన్నపురెడ్డిపల్లి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అందుతున్న ఆరోగ్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లపై



అనంతరం డీఎంహెచ్ఓ అన్నపురెడ్డిపల్లి ప్రాంతంలోని రెండు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సంబంధిత రిజిస్ట్రేషన్ మరియు ఇతర అనుమతుల వివరాలను పరిశీలించారు.
ఈ తనిఖీలలో ఒక డయాగ్నస్టిక్ సెంటర్ నమోదు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడంతో, సంబంధిత నిర్వాహకులకు డీఎంహెచ్ఓ నోటీసు జారీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా అవసరమైన వివరాలతో మూడు రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు.ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలు సంబంధిత ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు మరియు నమోదు ప్రక్రియలను తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య నిర్ధారణ సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదని, నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు

**▶▶| కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**టీ మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ :**
తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్? అధికారంలో రావడం ఖాయమని అన్ని సర్వేలు చెబుతున్నాయని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు నేతలు హైదరాబాద్? తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్?లో చేరారు. వారికి కండువా కప్పి కేటీఆర్? పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్ర విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలు కేసీఆర్?ను గుర్తుచేసుకుంటున్నారు

సీఎం రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు బాధపడుతున్నారన్న కేటీఆర్? రైతులకు రైతు బంధు, కనీసం యూరియా ఇవ్వలేని పరిస్థితి ఉందని ఆరోపించారు. ఎన్నికల హామీలను గాలికొదిలేసి, ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిన ప్రతిసారీ ప్రజలు కేసీఆర్?ను గుర్తుచేసుకుంటున్నారని కేటీఆర్? తెలిపారు.పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్న కేటీఆర్ పని చేసే ప్రభుత్వానికి కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దనే కేసీఆర్ బయటికి రావట్లేదని తెలిపారు. మూడు సంవత్సరాల కేసీఆర్ బయటికి రాకపోయినా ఆదరణ తగ్గలేదని తెలిపారు. కేసీఆర్ బయట కనిపించకపోయినా ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళ, ప్రతి ఆడబిడ్డ ఇవాళ




కేసీఆర్‌ను తలచుకుంటున్నారని, కేసీఆర్ ఉన్నప్పుడు సమయానికి రైతు బంధు పడేదని ప్రజలు అనుకుంటున్నారని వెల్లడించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు గెలిచినా పథకాలు ఆగవని భావించి బీఆర్ఎస్‌ను ఓడించారని పేర్కొన్నారు.

# తెలంగాణలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం!



● ఈ ఏడాది చివరి వరకు లేనట్లే!

**టి మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పుచేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది ఆఖరు వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

మంత్రివర్గ విస్తరణ ఆలస్యానికి కారణాలు

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత వెంటనే ఇంకొకరిని ఆ స్థానంలో నియమిస్తారని, ఖాళీలు భర్తీ చేస్తారని సెప్టెంబర్ ఆఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో ఉండొచ్చని మొదట ప్రచారం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ ఈ నెల 18వ తేదీన ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లారు. మరొకరిని ఇన్‌ఛార్జిగా నియమిస్తారని విస్తృత ప్రచారం జరిగినా ఇంకా నియమించలేదు.నూతనంగా నియమించే వారికి రాష్ట్రంలోని పరిస్థితి అర్థం కావడానికి సమయం పట్టినా, కేబినెట్ విస్తరణ చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లయితే ఇప్పటికే మీనాక్షి ఇచ్చిన రిపోర్ట్?లు, సీఎం రేవంత్ అభిప్రాయాలతో చేయవచ్చని, కానీ అధిష్ఠానమే కొంత సమయం తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొండా సురేఖను తొలగించిన తర్వాత బీసీ సామాజిక వర్గంలోని మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ వర్గానికి చెందిన ముగ్గురు మహిళలకు రేవంత్ రెడ్డి కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.

# క్యాబ్ డ్రైవర్ దారుణ హత్య

● విస్తుపోయే నిజాలు వెలుగులోకి

**టి మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ :** వారేం పరిచయస్తులు కారు. వివిధ ప్రాంతాలకు చెందిన వారంతా హైదరాబాద్‌లో దోస్తులయ్యారు. మాటల్లో అందరి లక్ష్యం ఒక్కటే అని తెలిసింది. ఇంకేముంది కలిసికట్టుగా అనుకున్నది సాధించి తీరాలని నిర్ణయించుకున్నారు. దాని కోసం పెద్ద స్కెచ్చే వేశారు. హైదరాబాద్‌లో కాకుండా ముంబయిలో పథకాన్ని అమలు చేయాలని భావించారు. దానికోసం వారికో కారు కావాలి. అందుకోసం మరో ప్లాన్ వేశారు. ఏ పాపం తెలియని అమాయకుడిని టార్గెట్ చేసుకున్నారు. అభంశుభం తెలియని అతని ప్రాణాలు తీశారు.ఖమ్మం జిల్లా పాతర్లపాడుకు చెందిన రాజశేఖర్ బేగంపేట సీబీఎస్ నగర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. రాజశేఖర్‌కు రెండు కార్లు ఉన్నాయి. వాటితో హైటెక్ సిటీలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగులను తీసుకొచ్చి, తీసుకెళ్లే పనిచేస్తున్నాడు. ఒక కారు తాను నడపుతుండగా మరోకారును డ్రైవర్ నడుపుతుంటాడు. ఈ నేపథ్యంలో ఈనెల 10న రాత్రి డ్యూటీకి వెళ్లి మరుసటి రోజు ఉదయం అయినా రాజశేఖర్ ఇంటికి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బేగంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు.

కారు ఒకచోట, మృతదేహం మరొక చోట

సంగారెడ్డి జిల్లా కోహీర్ గోల్డెన్ దాబా వద్ద రాజశేఖర్ నడిపే కారును స్థానిక పోలీసులు గుర్తించారు. పోలీసుల సమాచారంతో రాజశేఖర్ స్నేహితుడు సూరిబాబు కోహీర్ వెళ్లేందుకు బయలుదేరగా రుద్రారం శివారులో



స్నేహితుడు రాజశేఖర్ మృతదేహం కన్పించింది. గొంతు నులిమినట్లు, తలపై ముఖంపై తీవ్రగాయాలు ఉండటంతో బిత్తరపోయాడు. పటాన్‌చెరు పోలీసులు హత్య కేసుని నమోదు చేశారు.

విచారణలో విస్తుపోయే నిజాలు!

అసలు రాజశేఖర్‌ని ఎవరు ఎందుకు చంపారనే కోణంలో పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ముంబయికి చెందిన రాహుల్ దిలీప్, మయూర్ క్లినికల్ ట్రయల్స్ కోసం హైదరాబాద్‌కు వచ్చి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఓ హోటల్‌లో ఉండేవారు. వీరికి పక్క హోటల్లో ఉన్న క్యాటరింగ్ చేసే శివశంకర్ శర్మ, సూరజ్, రాజు రామచంద్ర పరిచయమయ్యారు. వీరంతా కలిసి ఈజీ మనీ కోసం స్కెచ్ వేసి కారు కోసం రాజశేఖర్‌ని దారుణంగా హతమార్చారు. నిందితులు అందరి నేపథ్యం కూడా వింతగానే ఉందని పోలీసులు తెలిపారు.

# జాతీయ రహదారులపై పశువులు సంచారం



● హడలిపోతున్న వాహనదారులు

**టి మీడియా ,సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలోని నేషనల్ హైవేపై పశువుల సంచారం వాహనదారులకు ప్రమాదకరంగా మారుతోంది. వేగంగా వాహనాలు వెళ్తుంటాయి. మూగజీవాలు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో తరచూ ప్రమాదాలు వెళ్తుంటాయి. మూగజీవాలు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఎన్నోచోట్ల రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. దానితో తోడు పశువుల సంచారం ప్రమాదాలకు కారణమవుతోంది.

ఇటీవల ఆదిలాబాద్? జిల్లా వాంకిడి మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై తీవ్ర ఆందోళన కలిగించే ఘటన చోటుచేసుకుంది. రహదారిపై అకస్మాత్తుగా ఎదురొచ్చిన పశువులను తప్పించబోయి ఓ భారీ లోడు లారీ అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో సమీపంలో ఇతర వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రహదారికి అడ్డంగా పడిపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్? స్తంభించింది.అంతకముందు మూడు నెలల కిందట వాంకిడిలోని ఫ్లైఓవర్?పై తిరుగుతున్న పశువులను ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో చోదకుడితోపాటు మూగజీవికి తీవ్ర గాయాలయ్యాయి.

అధికారుల నిర్లక్ష్యం

ద్విచక్ర వాహనదారులకు పాట్లు

రాత్రివేళల్లో, మలుపుల వద్ద, రహదారి డివైడర్ల మధ్య, రోడ్డు మధ్యలో పశువులు కూర్చుండటంతో వాహనదారులకు అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్రవాహనాలు, కార్లు వాటిని తప్పించబోయి డివైడర్లను ఢీకొట్టడం, అదుపుతప్పి బోల్తాపడటం నిత్యకృత్యంగా మారింది. తీవ్ర గాయాలకు, ఒక్కోసారి ప్రాణ నష్టానికి దారితోస్తోందని స్థానికులు వాపోతున్నారు.

జరిమానా విధిస్తేనే

రహదారిపై తిరిగే పశువుల యజమానులను గుర్తించి వారికి జరిమానాలు విధించాలని, అవసరమైతే పశువులను గోశాలలు, బంజరుదొడ్డిలకు తరలించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్? చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో ప్రాణనష్టం జరిగే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

హైవేపైకి పశువులు రాకుండా పటిష్ఠ చర్యలు

జాతీయ రహదారులు, ఎక్స్?ప్రెస్? హైవేలపైకి పశువులు రాకుండా ఇక నుంచి పటిష్ఠ చర్యలు చేపట్టనున్నారు. ఆయా రోడ్లపై వాహనాలు వేగంగా వస్తుంటాయి. హఠాత్తుగా పశువులు అడ్డొచ్చిన సమయంలో వాహనం అదుపు చేయలేని దుస్థితి నెలకొంటోంది. ఈ సమయంలో పశువులతోపాటు వాహనం కూడా ప్రమాదానికి గురై ప్రాణాలు పోతుంటాయి. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ప్రామాణిక నిర్వహణ విధానాన్ని (ఎస్?వోపీ) ప్రవేశపెట్టింది. వాటిని బయటికి వదిలేసే యజమానులను గుర్తించి జరిమానాలు విధించాలని సర్క్యులర్?ను రహదారి సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలకు జారీ చేసింది.

# కల్తీ మద్యం కలకలం



● 19 మంది దుర్మరణం

**టి మీడియా, సెప్టెంబర్ 26,నాగాలాండ్ :** మద్యపాన నిషేధం అమల్లో ఉన్న నాగాలాండ్‌లో కల్తీ మద్యం సేవించి 19 మంది ప్రాణాలు కోల్పోయారు. రెండ్రోజుల్లో మోకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, ట్యూన్‌సాంగ్ జిల్లాలో 11 మంది మృత్యువాత పడ్డారు. రాష్ట్రంలో 1990 నుంచే మద్యపాన నిషేధం ఉన్నప్పటికీ ఈ దుర్ఘటన జరగడం కలకలం రేపుతోంది. వరుస మరణాల నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం, కల్తీ మద్యం సరఫరా, దాని మూలాలను గుర్తించేందుకు సిట్ ఏర్పాటు చేసింది. పోలీసులు పలుచోట్ల దాడులు నిర్వహించి 19 మందిని అరెస్ట్ చేయడంతో పాటు 3000 కల్తీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం, మృతదేహాల అవయవాల నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం గువాహటికి పంపించారు.గుర్తుతెలియని, లేబుల్ లేని మద్యాన్ని సేవించవద్దని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. మద్యం సేవించిన తర్వాత తల తిరగడం, దృష్టి మసకబారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

# 20 శాతం మంది టీనేజర్లకు డ్రగ్స్ ముప్పు

● సీజేఐ సూర్యకాంత్ ఆందోళన

**టీమీడియా, న్యూఢిల్లీ :** దేశంలో ఉన్న టీనేజర్స్‌లో 20 శాతానికి పైగా మంది మాదకద్రవ్యాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్నాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. డ్రగ్స్ ఉచ్చులో చిక్కుకున్న పిల్లలను కేవలం రికార్డుల్లో గణాంకల్లా చూడకూడదన్నారు. వారిని ఆ మార్గంలోకి నెట్టిన విభిన్న పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి తమ బాల్యాన్ని తిరిగిచ్చే పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆగస్టులో ప్రముఖ జర్నల్ 'లాన్సెట్ రీజినల్ హెల్త్– సౌత్ఈస్ట్ ఆసియా' ప్రచురించిన ఒక అధ్యయనాన్ని సీజేఐ ప్రస్తావించారు. దేశంలోని ప్రతి ఐదుగురు టీనేజర్లలో ఒకరి కంటే ఎక్కువ మంది మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం అంచనా వేసిందనట్లు చెప్పారు. ఈ సమస్య టీనేజర్ల వర్గానికి మాత్రమే పరిమితమైనది కాదన్నారు. యువత అవసరాలను గుర్తించి దీన్ని నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



పిల్లల రక్షణ కేవలం రెస్క్యూ చేయడంతోనే ఆగిపోకూడదు!

డ్రగ్స్ బారిన పడిన పిల్లల గురించి గణాంకాలు చెప్పడం ఎంత ముఖ్యమో, వారి బాధలను అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యమని సీజేఐ సూచించారు. ఒకరు బాధితుడు కావడానికి రకరకాల కారణాలు ఉంటాయని చెప్పారు. చెడు స్నేహాలు, ఇంట్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం, ఆశ్రయం లేకపోవడం, వేధింపులు లేదా డ్రగ్స్ ఉండే వాతావరణంలో పెరగడం వంటి రకరకాల కారణాల వల్ల చదవుకు దూరమై పిల్లలు ఈ చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని చెప్పుకొచ్చారు. డ్రగ్స్ బారిన పడే మార్గాలు వేర్వేరుగా ఉన్నప్పుడు, వాటి పరిష్కరానికి అనుసరించే విధానాలు కూడా విభిన్నంగా ఉండాలని సీజేఐ సూచించారు. ఒక సమస్యతో తమ ముందుకు వచ్చిన పిల్లలను ఆ కోణంలోనే చూడకూడదన్నారు. పిల్లల రక్షణ కేవలం రెస్క్యూ చేయడంతోనే ఆగిపోకూడదన్నారు. చికిత్స, డిశ్చార్జ్ తర్వాత సుస్థిరమైన పునరావాస వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు.

వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి!

డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ, తమ స్వార్థం కోసం పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తున్న నేరస్థుల పట్ల చట్టం అత్యంత కఠినంగా, సత్వరమే స్పందించాలని జస్టిస్ సూర్యకాంత్ తేల్చిచెప్పారు. అయితే, బాధితులైన పిల్లలను చూసే కోణం మారలన్నారు. వారి భద్రత, వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం ప్రధానాంశాలుగా కావాలన్నారు. బాల్యాన్ని వారికి తిరిగి ఇవ్వడం అంటే గడియారాన్ని వెనక్కి తిప్పడం కాదన్నారు. మళ్లీ తమ బాల్యాన్ని, విద్యను, మంచి సంబంధాలను, ఆటపాటలను, భవిష్యత్తుపై నమ్మకాన్ని అనుభవించేలాంటి అనుకూల వాతావరణాన్ని కల్పించడమని సీజేఐ చెప్పారు.

పాఠశాలలకు దూరం చేయొద్దు!

డ్రగ్స్ బారిన పడిన పిల్లలను గుర్తించి వారిని పూర్వ స్థితికి తీసుకొచ్చే విషయంలో అన్ని కోణాల్లో దృష్టిపెట్టాలని ఈ సందర్భంగా సీజేఐ చెప్పారు. తొలి దశలో గుర్తింపు అనేది చాలా కీలకమన్నారు. ఇది వీలైనంత త్వరగా ప్రారంభం కావాలన్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, వైద్యులు, కమ్యూనిటీ వర్కర్లు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను మొదటగా గమనించాలన్నారు. ఆ తర్వాత చికిత్స అంశమన్నారు. డీ–అడిక్షన్ అనేది కేవలం వైద్య చికిత్సతో ముగిసిపోదని సీజేఐ అన్నారు. దానికి మానసిక ఆరోగ్య సహాయం, సురక్షితమైన జీవన వాతావరణం, కుటుంబం, పిల్లలతో నిరంతర సంభాషణ అవసరమన్నారు.

అలాగే, విద్య అనేది చాలా కీలకమమని సీజేఐ అన్నారు. ప్రమాదకర వాతావరణం నుంచి ఒక చిన్నారిని రక్షించినప్పటికీ, చదువుకు దూరం చేస్తే అది మరో ప్రమాదంలోకి నెట్టడమే అవుతుందన్నారు. పాఠశాలలే పిల్లలకు క్రమశిక్షణను, భవిష్యత్తుపై భరోసానిస్తాయని సీజేఐ సూచించారు. పునరావాసంలో కుటుంబం ఇచ్చే భరోసా చాలా కీలకమని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఒకవేళ కుటుంబమే హింసకు, నిర్లక్ష్యానికి కేంద్రమైతే ఆ పిల్లలను అక్కడికే పంపడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డులు ఈ విషయంలో పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పునరావాసంలో అత్యంత సులభంగా నిర్లక్ష్యానికి గురవుతున్న దశ చికిత్స అనంతర సంరక్షణ అని జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.

డ్రగ్స్ వ్యసనాన్ని 'జాతీయ భద్రత' కోణంలోనూ చూడాలి: బిహార్ గవర్నర్

మాదకద్రవ్యాల వ్యసనాన్ని నేరం, ప్రజా ఆరోగ్య కోణంలోనే కాకుండా 'జాతీయ భద్రత' కోణంలో కూడా చూడాల్సిన అవసరం ఉందని బిహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్ పేర్కొన్నారు. దేశ రక్షణ అనేది సమాజ బలం, ధృఢత్వం మీద ఆధారపడి ఉంటుందన్నారు. డ్రగ్స్ నేరుగా ఆ సమాజపు పునాదులనే దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఒకానొక కాలంలో డ్రగ్స్ కారణంగా యువత శారీరకంగా బలహీనపడటాన్ని సైన్యంలో తాను సేవలు అందిస్తున్న సమయంలో స్వయంగా చూశానని, సైనిక సంప్రదాయం ఉన్న రాష్ట్రంలో అది ఎంతో బాధాకరమని అన్నారు. రెస్క్యూ, చికిత్సతోనే పని ముగిసిపోదని, ఆ పిల్లలను ఎలాంటి కళంకం లేకుండా గౌరవప్రదంగా తిరిగి సమాజంలోకి తీసుకురావాలన్నారు.